# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

# మీకొక సదవకాశము!

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న "సత్యవాణి" యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులులను పొంది యున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలు పొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులువుగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగ ములు, తదితర పుస్తకములు 25 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్కు మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ. 10/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంధాలయాన్ని తెరవండి!!

**SATYA VANI**
(P.O. Box 80) Seshagiri Rao St.
KAKINADA-533 004

గమనిక :- మీరు **M.O.** పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రసులో మార్పు కలిగి నప్పుడు మీ సత్యవాక్కు నంబరును మాకు తెలియజేయండి. ఇది అత్యవసరం!!

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

పోస్టు బాక్సు - 80, కాకినాడ - 533 001

ఎడిటర్ : జె. సి. ఘోట్

మేనేజింగ్ ఎడిటర్ : జాషువా గూటం

సంచిక 1 | ఆగస్టు 1985 | సంపుటి 6


## సంపాదకీయము

### మా చదువరులకు రేడియో శ్రోతలకు ఒక మాట

### *( A word to our Readers and Radio Listeners )*

సత్యవాక్కు మాసపత్రికను ప్రారంభించి ఇప్పుడు ఆరో సంవత్సరములో ప్రవేశించాము. గత ఐదు సంవత్సరములలోను ప్రభువు దయవలన ఎక్కడా విడువకుండా ప్రతి మాసము ఈ పత్రిక వెలువడింది. మీలో కొంతమంది మా చదువరుల లిస్టులో మొదటినుండీ యున్నారు. ఆ తరువాత అనేకమంది మాతో చేరారు. మీరు ఈ పత్రికను మీ మిత్రులకు, బంధువులకు పరిచయం చేయుటవలన వారు కూడా దీని ప్రయోజనాన్ని గుర్తించి ఈ పత్రిక చదువరుల లిస్టులో చేరారు. తత్ఫలితముగా యిది భారతదేశములో పలు రాష్ట్రాల్లో యున్న తెలుగువారికి ప్రతి నెలా వెళ్లుచున్నది. మీరు ఈ పత్రికను అందుకొనడమే కాకుండా మీలో చాలమంది మా ద్వారా ప్రచురితమైన యితర పుస్తకాలను కూడ అప్పుడప్పుడు అందుకొనుచునే యున్నారు. మేము ఈ పత్రికను, తదితర పుస్తకాలను ఉచితంగానే

పంపుచున్నను పోస్టేజీకొరకు మాత్రమే ఒక్కొక్కరు కనీసం పది రూపాయలు పంపించాలని చెబుతూ వచ్చాం. దీని సంబంధమైన ప్రకటనను సత్యవాక్యములో మేము తరుచు ప్రచురించుచున్నను, కొందరు దానిని గమనించినట్టు లేనేలేదు. మరికొందరయితే పది రూపాయలు పంపుటయేగాక, తరుచు తమ సహాయాన్ని పంపుచున్నారు. అట్టివారికి ఈ పత్రికాముఖమున మా ప్రత్యేక వందనములు. మేము పుస్తకాల వ్యాపారములో లేమని మాత్రం చదువరులు గ్రహించాలి. అయితే క్రీస్తు సువార్త వ్యాప్తి నిమిత్తమై ముద్రించబడిన పుస్తకాలను తప్పక వినియోగించుచున్నాము.

మరల, గత పది సంవత్సరాలకు పైగా రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సువార్తను మేము ప్రసారము చేయుచున్నాము. ఈ కార్యక్రమములు భారతదేశమంతా వినబడడమే కాకుండా, భారత దేశం చుట్టూయున్న యితర దేశాలలోను, అరబ్ దేశాలలోను కూడ వినబడుచున్నవి. హిందీ, తెలుగు, తమిళం, మళయాళం, ఇంగ్లీషు భాషలలో వారానికి 16 వివిధ కార్యక్రమాలను 5 భాషలలో మేము ప్రసారము చేయుచున్నాము. ఈ కార్యక్రమాలద్వారా ఆయా భాషలలో ముద్రించబడిన రేడియో ప్రసంగముల పుస్తకములను అందజేయుచున్నాము. అంతేకాకుండా ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సులనుకూడా అందజేయుచున్నాము. తత్ఫలితముగా లక్షలకొలది ప్రజలు పవిత్రమైన క్రీస్తుసువార్తను మొట్టమొదటిసారిగా వినగలిగారు. రేడియో కార్యక్రమాలను ప్రశంసిస్తూ వేలకొలది ప్రజలు ఉత్తరాలు వ్రాయుచున్నారు. కరస్పాండెన్సు కోర్సుకొరకు, పత్రికలు పుస్తకముల కొరకు ప్రతిదినము వందలకొలది ప్రజలు ఉత్తరాలు వ్రాయుచున్నారు. వేలకొలది ప్రజలు క్రీస్తు సువార్తకు లోబడ్డారు; కనీసం రెండువందల చోట్ల స్థానిక క్రీస్తుసంఘము లేర్పడినవి. దీని యంతటికి మహిమ, ఘనత ప్రభావములు ప్రభువుకే చెల్లునుగాక !

పై సంగతులన్నిటిని యిది చెప్పడానికి చెప్పాను: మీలో అనేకులు చాల కాలమునుండి ఈ మాసపత్రికను క్రమముగా అందుకొనుచునే యున్నారు, బహుశ మేము ప్రచురించిన పుస్తకాలను మీరు తెప్పించుకొని చదివేయుంటారు; అంతేకాకుండా బహుశ మీరు ఒకటి రెండు భాషలలో మా రేడియో కార్యక్రమములను వినుచు యున్నారు. అట్లయితే, మీరు చదువుచున్నది, వినుచున్నది మీరు గ్రహించుకోగల్గినయెడల, మీరీపాటికి సత్యాన్ని తప్పక ఎరిగి యుందురు; సువార్తకు లోబడడానికి సంసిద్ధులై యుందురు. దేవునికి లోబడకుండా క్రీస్తును గూర్చి, సత్యసంఘాన్ని గూర్చి, క్రీస్తు యిచ్చు రక్షణను గూర్చి, ఆయన యిచ్చిన ఆజ్ఞలను గూర్చి ఇంకెంత కాలము చదువుచునే యుండాలను కొనుచున్నారు? ఈ రేడియో ప్రసారాలను సంవత్సరాల తరబడి వింటూ, ప్రభువుకు లోబడకుండా మీరెట్లుండ గలరు? తప్పకుండా ఈ పాటికి నీవు సత్యము నెరుగుదువు. నీవు సత్యాన్నెరిగిన వాడవైతే సత్యానికి నీవు తప్పక లోబడాలి. నీవు లోబడకపోతే చివరకు ఆసక్తిని కోల్పోయి కొట్టుకొనిపోతావు.

మా సాహిత్యము ద్వారాను, రేడియో కార్యక్రమముల ద్వారాను అనేకమంది అబద్ధ బోధకులు, అబద్ధ సిద్ధాంతములున్నవని మీకు తెలియజేయడానికి మా శాయశక్తుల ప్రయత్నించాము. ఆదే సమయమందు అసత్యానికి సత్యానికి యున్న వ్యత్యాసాన్ని మీకు తెలియజేయ ప్రయత్నించాము. కొంతకాలము మట్టుకు మీరు మా సాహిత్యాన్ని చదువుచు, రేడియో ప్రసారాలను వినుచు యున్నట్లయితే సత్యానికి అసత్యానికి యున్న భేదమును మీరే ఈ పాటికి గమనించి యుండాలి. అయితే ఈ భేదమును గమనించడమే గాక సత్యమును, సత్యమును మాత్రమే మీరు కోరుకొని, ఆశించియుండాలి.

ఈ సత్య సాహిత్యము, రేడియో కార్యక్రమములు బహు దూర ప్రాంతముల మట్టుకు వ్యాపించి యున్నందున, మీ అందరిని

వ్యక్తిగతముగా మేము దర్శించుటకు సాధ్యపడదు. మేము నిజానికి మీ గృహాన్ని దర్శించి ఈ సంగతులను గూర్చి మీతో ముచ్చటించ డానికి చాల యిష్టం. మీ గ్రామములోను లేక పట్టణములోను సువార్తకూటములు జరిపించడం మాకు చాల యిష్టం. అయితే మా సమయము, ఆర్థిక సామర్థ్యము సంకుచితము గనుక మేము అన్ని ప్రదేశములకు రాలేకపోవుచున్నాము. అయితే మేమేమి చేయ గలమో దాన్ని తప్పక చేస్తున్నాం. పుస్తకములు, పత్రికలద్వారా, రేడియోద్వారా సువార్త వ్యాప్తిచేయుచునే యుంటాం. ఈ పత్రికను పొందుచున్నవారికి దానిని పంపుచునే యుంటాము. మీకు పంపిన పత్రిక పోస్టుద్వారా ఏకారణంచేతనైనా మాకు తిరిగి వచ్చేస్తేనే తప్ప మీ అడ్రసు మా దగ్గరనుండి తొలగించబడదు. ఈలోగా మీరు సత్యానికి లోబడాలని కోరుచున్నా, మీ వూరిలో సువార్త కూట ములు జరపాలని కోరుచున్నా, లేక మీ యింటిలో బైబిలుపఠనం ఆరంభించాలన్నా, వీలైతే మేము రాగలము; లేదా మీకు దగ్గరగా యున్న క్రీస్తు సంఘస్థులతో మీకు పరిచయం చేయగలము. గనుక మీ అభిలాషను తప్పక మాకు తెలియజేయండి.

అంటే, మీపై ఇప్పుడు గొప్ప బాధ్యత యున్నది. సత్యాన్ని మీకు ప్రకటించే బాధ్యత మాది. అయితే సత్యాన్ని మీరు తెలిసి కొన్న తరువాత, దానికిలోబడే బాధ్యత మీది. ఈ పత్రికను, మా పుస్తకాలను మీకు పంపుటద్వారా, రేడియో ప్రసారములద్వారా మేము చేయగలిగినంతమట్టుకు చేస్తాం. మేము వ్యక్తిగతముగా మీ దగ్గరకు రావాలంటే చాల సమయం పట్టవచ్చును; ఒక్కొక్కసారి మేము అసలు రాలేకపోవచ్చును. అట్టిది జరగకుండా సత్యాన్ని ఈ విధంగా మీకు అందజేయడం, దేవుని చిత్తాన్ని మీరు తెలుసుకొనడం మంచి దని మా నమ్మకము.

అయితే నీవు దేవుని చిత్తాన్ని తెలిసికొన్న తరువాత, దాని విషయమై తగు చర్యను నీవు గైకొనాలని మరొకసారి హెచ్చరించుచున్నాను. దానిని వాయిదా వేయొద్దు, కనిపెట్టుచు యుండవద్దు. అట్లాగని నీవు వెళ్ళి డినామినేషనల్ సంఘములో చేరవద్దు. మత సంబంధమైన అసత్య మార్గములో ప్రవేశించడానికి నీవు క్రీస్తునందు విశ్వాసివి కాబోవుచున్నట్లయితే నీ పరిస్థితి యేమీ బాగుపడదు. నీవొక డినామినేషన్‌లో చేరడానికి ఇంకో డినామినేషన్‌ను వదలివేయనక్కర లేదు. ఇంతకు ముందు చెప్పినరీతిగా, మీరు క్రీస్తు సంఘ సభ్యులు కాగోరుచున్న యెడల మాతో సంప్రదించండి, లేదా మీకు తెలిసిన క్రీస్తు సంఘస్థులతో సంప్రదించండి. మీరు సత్యాన్ని మరింత బాగా తెలిసికొని సువార్తకు లోబడి క్రీస్తు సంఘస్థులై సత్యారాధన చేయ గల్గునట్లు లేదా మీ వూరిలో క్రీస్తు సంఘం స్థాపింపబడగల్గునట్లు మేము తప్పక మీకు సహకరిస్తాము.

నీవు ఇంకా క్రైస్తవుడవు కానియెడల, దేవునియందు క్రీస్తునందు విశ్వాసముంచుము, నీ పాపముల విషయమై మారుమనస్సు నొందుము, క్రీస్తే దేవుని కుమారుడని ఒప్పుకొనుము, నీ పాపములు కడిగివేయబడు నిమిత్తము నీటిలో బాప్తిస్మము పొందుము (మార్కు 16:16; లూకా 13:3; రోమా 10:10; అపో.కా. 2:38). నీవట్లు చేసినప్పుడు ప్రభువు నిన్ను రక్షించి నిన్ను తన సంఘముతో చేర్చుకొంటాడు (అపో.కా. 2:47). బైబిలులో నీవు కనుగొనేది ఆ సంఘమే.

నీవు క్రైస్తవుడవు, క్రీస్తు సంఘ సభ్యుడవై యున్నట్లయితే నీవు స్థానిక క్రీస్తు సంఘముతో కలసి ప్రతి ఆదివారమున దేవుని ఆరాధించాలి, ప్రతి దినము క్రీస్తుకొరకు జీవించాలి. నీ ఇరుగుపొరుగు వారికి దేవునిగూర్చి, క్రీస్తునుగూర్చి, ఆయనకు విధేయత చూపుటనుగూర్చి నీవు బోధించాలి. మీ మిత్రులకు కరపత్రములు, బైబిలు కరస్పాండెన్సు కోర్సు కావాలంటే వారి అడ్రసులు మాకు పంపించండి.

వారికి తప్పక వాటిని పంపిస్తాము. కనీసము రెండున్నర లక్షల మంది బైబిలు కరస్పాండెన్సు కోర్సులో చేరి బైబిలు పాఠములను ఉచితంగా పొందుచున్నారు, సత్యాన్ని గ్రహించుచున్నారు. మీరు కూడా వీలైనంత మందిని ఇందు చేర్పించండి. వారికి ఈ విధమైన సహాయం చేయండి.

క్రీస్తు సువార్తను మీతో పంచుకొనే అవకాశం మాకు కల్పించినందున మీకు మా వందనములు. మీరు ప్రభువుకు లోబడితే మనందరము క్రీస్తునందు సోదర సోదరీలము. దేవుని కుటుంబమయిన సంఘముగా, ప్రభువుయొక్క వర్తమానాన్ని వ్యాపింపజేయుటలో మనం కలసి పనిచేసే అవకాశం తప్పక కలుగుతుంది. అంతకు మించిన ఘనత మరొకటి యుండదు.

---

నేనేల క్రీస్తు సంఘ సభ్యుడనైతిని-2

# అది లేఖనార్థమైన పునాదిపై నిర్మించబడినది

## *(It was Founded on the Scriptural Foundation)*

## I మంచి పునాదియొక్క ప్రాముఖ్యత

1. ఏ భవనమైనను లేక సంస్థయైనను దాని పునాదికంటే బలముగా యుండలేదనే వాస్తవాన్ని అందరు అంగీకరిస్తారు. దాని బలము నేరుగా పునాదిపై ఆధారపడి యుంటాది. ఏ భవనమైనను దాని పునాదితో సంబంధసామ్యము లేకుండా నిర్మించబడితే అది నిలబడదు. సంఘముకూడ అంతే. దాని నిలకడ, దానివలన కలిగే లాభములు దాని పునాదిపై ఆధారపడి యుంటాయి.

2. లేఖనార్థమైన సంఘము లేఖనార్థమైన పునాదిని కలిగి యుండాలి; లేనియెడల అది లేఖనార్థమైనది కాదు. గనుక ఒకడు లేఖనార్థమైన పునాదిపై స్థాపించబడిన సంఘములో యుంటేనేగాని లేఖనముల ప్రకారమున్న సంఘ సభ్యుడనని ఏకరీతిగా చెప్పుకోలేడు.

## II బండ లేక పునాది యేమిటి ?

1. ఈ బండ యేమిటో మనం గుర్తించాలంటే దాన్నిగూర్చి చెప్పబడిన ఒప్పుకోలును పరీక్షించాలి. పేతురు ఇట్లు ఒప్పుకొన్నాడు: "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు" (మత్తయి 16:16). వెంటనే యేసు పేతురుతో యిట్లన్నాడు: "—మరియు నీవు పేతురువు". అప్పుడు యేసు తన సంఘాన్ని ఈ బండమీద కట్టుదునని వాగ్దానం చేసాడు. గనుక ఈ బండ పేతురునుగూర్చి క్రీస్తు చేసిన ఒప్పుకోలునుగాని, లేదా క్రీస్తునుగూర్చి పేతురు చేసిన ఒప్పుకోలును గాని సూచించాలి. చాలమంది అది పేతురును సూచించుచున్నదని, పేతురు అనగా బండ లేక రాయి యని అర్థమని తలస్తారు. అయితే ఆదిమ భాష ఈ భావార్థాన్ని సహించుటలేదు; ఏలయనగా అక్కడ రెండు పదములు వినియోగింపబడ్డాయి. "నీవు పేతురువు (Petros). ఈ బండ (Petra) మీద నా సంఘమును కట్టుదును" (మత్త 16:18). గనుక యేసు తన సంఘాన్ని పేతురు (Petros) మీద గాక, ఈ బండ (Petra) మీద కట్టుటకు వాగ్దానం చేసాడు. అది క్రీస్తు దేవుని కుమారుడనే గొప్ప మహిమగల వాస్తవము. అందువలన ప్రభువు సంఘము మానవుని శారీరక బలహీనతపై గాక క్రీస్తుయొక్క దైవత్వము, కుమారత్వముపై స్థాపించబడినది.

2. ఈ భావార్థాన్ని మిగిలిన లేఖన భాగములు సమర్థించుచున్నాయి. 1) "వేయబడినది తప్ప మరియొక పునాది ఎవడును వేయనేరడు; ఈ పునాది యేసుక్రీస్తే" (1 కొరింథీ 3:11). 2) "క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడి యున్నారు" (ఎఫెసీ 2:20). 3) "ఇల్లు కట్టువారు నిషేధించిన రాయి మూలకు తలరాయి ఆయెను" (కీర్తన 118:22). ఈ ప్రవచనాన్ని యేసు తనకు వర్తించు

కొన్నాడు (మత్తయి 21:42). పేతురు కూడ దాన్ని క్రీస్తుకు వర్తింప చేసాడు (అపో. కా. 4:11). ఈ నిరూపణ అమితమైనది.

## III ఇది నిలబడే పునాది

1. క్రీస్తు దేవుని కుమారుడనే ఉత్కృష్టమైన పునాది స్థిరంగా ఉంచింది. అది నిలబడుతూనే యుంటుంది. ప్రతిపక్షం సమీక్షించి చేసి దుష్టబుద్ధిగల వారలు దానిని బలహీనపరచ లేకపోయారు. నాస్తికులు, నిర్దేవులు, సందేహశీలులు పలవరించారు, వాగాడంబరము చేసారు. అయినను క్రీస్తు సజీవుడగు దేవుని కుమారుడుగానే యున్నాడు. నిజంగా ఈ బండను అనేక సమ్మెటలను అరగగొట్టిన దాగలితో పోల్చవచ్చును. ఈ పునాది నేడు కూడ పటిష్టముగా, బలముగా నిలిచియున్నది.

2. ఇప్పుడు మనమొక స్వవిరుద్ధ సంగతిని గమనించుదాం: వంద సంవత్సరముల కాలములో బైబిలు ప్రతి ఒక్కటి కూడా యుండదని వోల్టైర్ అను నతడు ప్రగల్భాలు పలికాడు. అతడు ఈ దూషణకరమైన ప్రవచనము చెప్పి వంద సంవత్సరములకు పైగా అయ్యింది. అప్పటివలె ఇప్పుడు కూడ దాని నెరవేర్పు ఏమంత సమీపంగా లేదు. ఈ దేవదూషణ ప్రవచనము ఏ ముద్రణాలయమునుండి జారీ చేయబడిందో దానిని ఇప్పుడు జెనీవా బైబిలు సొసైటీవారు వినియోగించుచున్నారు. ఏమి ప్రవచనమో!

3. అయితే మనుష్యులపై స్థాపించబడిన సంస్థల సంగతియేమిటి? అవి యిసుకలో నిలిచియున్నవి; వాటి పునాదులు బలహీనమైనవి. అందువలన చివరకు అవి కూలిపోతాయి. క్రీస్తు సంఘము విజయవంతముగా ముందుకు వస్తాది; ఏలయనగా అది పరిశోధింపబడిన రాయిపై, స్థిరమైన పునాదిపై ఆధారపడి యున్నది.

—లీరోయ్ బ్రౌన్లో

# యేసుక్రీస్తు యొక్క దైవత్వం

## (The Deity of Jesus Christ)

దైవత్వం అంటే దేవునియొక్క తత్వం, దైవం అయ్యుండుట. మనం క్రీస్తుయొక్క దైవత్వాన్ని పరిశీలించునపుడు ఆయనలోయున్న దైవత్వ సత్యాన్ని, ఆయన దేవుని కుమారుడనని చెప్పుకొనిన దానిలోని సత్యాన్ని పరిశీలిస్తాం. పాపమునుండి మానవజాతి యంతయును ఒక మధ్యవర్తిద్వారా విమోచింపబడవలసి యుండెను. ఆ మధ్యవర్తి దేవుని, మానవుని సమాధానపరచి ఏకపరచు నిమిత్తము దైవ మానవత్వాలను రెంటిని కలిగినవాడై యుండాలి. యేసు ఈ రెంటిని కలిగి యుండెను.

యేసుక్రీస్తు గొప్ప అద్భుత శక్తి కలిగినవాడే గాని ఆయన దేవుడు కాదని కొందరంటారు. మరికొందరయితే యేసుక్రీస్తు కూడా సృష్టింపబడిన ఒక వ్యక్తియని, ఆయనను దేవుడు ముందుగా సృష్టించెనని చెబుతారు. 'యెహోవా సాక్షులు' అను ఒక గుంపువారు నేటికిని ఈ సంగతిని బోధిస్తారు. అట్లు చెప్పడంలో యేసు దేవుడు కాదని వారి ముఖ్యోద్దేశము; గాని అదొక అబద్ధ బోధ.

## వాక్యమైన దేవుడు

"ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను" అని యోహాను 1:1 లో వ్రాయబడియున్నది. ఈ వాక్యమే యేసుక్రీస్తు అని యోహాను 1:14 లో మనం చదువగలము : "ఆ వాక్యము శరీరధారియై కృపాసత్యసంపూర్ణుడుగా మన మధ్య నివసించెను".

యోహాను వ్రాసిన ఆదికాలము దేవుడు సమస్తాన్ని సృజించిన ఆదికాలాన్ని సూచించుచున్నది. ఇంచుమించు ఆ మాటలతోనే

మోషే ఆదికాండ గ్రంథాన్ని వ్రాయుటకారంభించాడు. ఆదియందు వాక్యముండెనని యోహాను వ్రాసాడుగదా, అయితే ఆ వాక్యము ఎప్పటినుండి యుండెను? ఆ వాక్యము నిత్యము యెల్లప్పుడు ఉండెనని మనము జవాబీయవలసివచ్చును. ఆ వాక్యము క్రీస్తయి యుండెను. ఆయనే దేవుని ప్రత్యక్షత. ఈ లోకములో దేవుని సర్వసంపూర్ణత యొక్క ప్రత్యక్షతయై యుండెను.

'వాక్యము దేవుడై యుండెను' అని యోహాను వ్రాసాడు. దేవునియొద్ద అనగా, తండ్రియైన దేవునితో ముఖాముఖిగా యుండుట, ఆయనతో గల సజీవ సంబంధాన్ని, అతి సన్నిహిత సహవాసాన్ని, ఏకత్వాన్ని సూచించుచున్నది. వాక్యము దేవుడై యుండెననుటలో, వాక్యము దేవునియొక్క తత్వాన్ని కలిగి యుండెనని, వాక్యమే దేవుడని యోహాను మనకు తెలియజేయుచున్నాడు. త్రియేకుడైన దేవునిలో ఆదియందు వాక్యము ఒక వ్యక్తియై యుండెను.

## తండ్రితో సమానుడు

క్రీస్తు తండ్రియైన దేవునితో సమానుడుగా నుండెను. ఫిలిప్పీ 2:5-8 లో అపో. పౌలు ఇట్లు వ్రాసాడు: "క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్ట కూడని భాగ్యమని యెంచుకొనలేదుగాని, మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపమును ధరించుకొని తన్నుతానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా తన్నుతాను తగ్గించుకొనెను".

ఈ వాక్యభాగంలో పౌలు ఫిలిప్పయి క్రైస్తవులకు వినయ విధేయతలనుగూర్చి బోధించుచున్నాడు. వినయవిధేయతలకు యేసు

క్రీస్తు ఒక గొప్ప మాదిరిగా యున్నాడు. గనుకనే క్రీస్తుకు కలిగిన యీ మనస్సు మీకును కలిగి యుండునట్లని అతడు హెచ్చరించాడు. యేసుక్రీస్తు తన్నుతానే తగ్గించుకొన్నాడు. ఈ లోకానికి రాకముందు ఆయన దేవుని స్వరూపమును అనగా దైవత్వాన్ని కలిగి యుండెను. ఆయన దేవునితో సమానముగా యున్నను, దేవుడై యున్నను ఆయన దానిని విడిచిపెట్టి యిష్టపూర్వకంగా పరలోకంనుండి యీ లోకానికి వచ్చాడు. అట్లు చేయడంలో ఆయన దాసుని స్వరూపం ధరించుకొన్నాడు, ఆకారమందు మనుష్యునిగా కనబడ్డాడు. మరణము పొందునంతవరకు అనగా అతి హీనకరమైన సిలువ మరణము పొందు నంతవరకు తన్నుతాను తగ్గించుకొన్నాడు. మనము రక్షించబడునట్లు ఆయన దీని నంతటినీ చేసాడు.

## మహిమగల నిత్యుడు

పైన చెప్పుకొనిన లేఖన భాగాన్ని బట్టి క్రీస్తుయొక్క నిత్యత్వాన్ని (Eternal Nature) మనం గమనించగలము. ఆయన ఈ లోకమునకు రాకమునుపు తండ్రియైన దేవునితో యెల్లప్పుడు ఉండెను. ఆయన దేవుని స్వరూపములో యుండెను. తండ్రికేమైతే గుణలక్షణాలుండెనో వాటినే ఆయనకూడ కలిగియుండెను. క్రీస్తు తన్నుతాను రిక్తునిగా చేసికొనినప్పుడు పరలోక మహిమలన్నిటిని విడిచిపెట్టి మానవ శరీరాన్ని ధరించాడు. లోకము పుట్టక మునుపు నుండి ఆయన మహిమను కలిగియుండెను. భూమిమీద యున్నప్పుడు ఆయన ఇట్లు ప్రార్థించాడు: "తండ్రీ లోకము పుట్టకమునుపు నీయొద్ద నాకు ఏ మహిమ యుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు నీయొద్ద మహిమపరచుము" (యోహాను 17:5). ఆయన చనిపోయి సమాధి చేయబడి తిరిగి లేచి పరమునకు వెళ్ళి తండ్రితో యింతకు ముందున్న మహిమను ఇప్పుడు కలిగియున్నాడు.

## అన్ని విషయాల్లోను దేవుడు

క్రీస్తునందు దేవత్వముయొక్క సర్వ పరిపూర్ణత శరీరముగా నివసించుచుండెను. కొలస్సయులో కొన్ని అబద్ధ సిద్ధాంతములు బోధింప బడుటను గూర్చి విని పౌలు కొలస్సయులోని సంఘానికొక పత్రిక వ్రాసాడు. మోషే ధర్మశాస్త్రము ఇంకా నిలిచి యున్నదని, యేసు క్రీస్తు నిజంగా దేవుడు కాదని ఆ అబద్ధ బోధలయొక్క సారాంశము. పౌలు ఇట్లు హెచ్చరించాడు : "ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారములను, అనగా ఈ లోకసంబంధమైన మూల పాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వజ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొనిపోవు వాడెవడైన ఉండునేమోయని జాగ్రత్తగా ఉండుడి. ఏలయనగా దేవత్వముయొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది" (కొలస్స 2:8, 9). క్రీస్తుయొక్క దైవత్వాన్ని బలంగా చూపించు వచనాల్లో ఇది ఒకటి. యేసుక్రీస్తు శరీమును ధరించిన దేవుడైయున్నాడని పౌలు చెప్పుచున్నాడు. ఏ సందర్భములో నైనను ఆయనలో దైవత్వం లోపించలేదు. అందువలన క్రీస్తు దేవుడు కాదని వాదించువారి తత్వజ్ఞానం అసత్యమని నిరూపించబడెను.

## సృష్టికర్త

అంతేకాదు, యేసుక్రీస్తు "అదృశ్యదేవుని స్వరూపియై సర్వ సృష్టికి ఆది సంభూతుడై యుండెను" అని కొలస్స 1:15లో అతడు చెప్పాడు. అంటే దేవునియొక్క మూర్తిత్వము, పరిపూర్ణతలు క్రీస్తులో సంపూర్ణముగా ప్రతిబింబించెను. ఆయన దైవత్వాన్ని ఏవి ధంగా కలిగియున్నాడో తరువాత వచనంలో అతడు తెలియజేసాడు. ఆయన జ్ఞానమందును, సృష్టించే శక్తియందును, నిత్య ఉనికియందును విశ్వమంతటిమీద నున్న అధికారమంతటిలోను దైవత్వం ఆయనలో సంపూర్ణముగ నివసించెను. మరియు "ఆయన అన్నిటికంటె ముందుగా

ఉన్నవాడు". అంటే అన్నింటికంటె ముందుగా ఆయన సృజింపబడిన వాడని దీనియర్థం కాదు. "ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు". క్రీస్తువలన క్రీస్తుద్వారా సమస్తమును సృజింపబడెను. ఆయన అన్నిటి కంటె ముందుగా యుండెను. "సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్న దేదియు ఆయన లేకుండ కలుగలేదు" (యోహాను 1:3). ఆయనలేకుండా నేమియు గలుగలేదు. సృష్టికి ముందునుండే క్రీస్తు ఉండెను. ఆద్యారంభమున యున్నవాడే ఆది లేనివాడని కూడ గ్రహించుట అత్యవసరం. యేసుక్రీస్తు ఆదినుండీ యుండెను. ఆదిలో ఆయన వాక్యమైయుండెను, ఆయన దేవుడైయుండెను. ఇప్పుడును ఆయన దేవుడైయున్నాడు. అందుకే అపొ. పేతురు ఆయనను మన దేవుడును రక్షకుడైన యేసుక్రీస్తు అని సంబోధించాడు (2 పేతురు 1:1). అపొ. పౌలు ఆయనను మహాదేవుడును మన రక్షకుడైన యేసు క్రీస్తని తీతు 2:13లో సంబోధించాడు. ఇందునుబట్టి యేసుక్రీస్తు దేవుడని, దేవుని కుమారుడని మనము విశ్వసించాలి (యోహాను 8:24). మన పాపములను క్షమించువాడాయనే గనుక మారుమనస్సుపొంది పాపక్షమాపణ నిమిత్తం క్రీస్తు నామమున బాప్తిస్మము పొందాలి (అపొ. కా. 2:38).

క్రీస్తుయొక్క దైవత్వాన్ని గూర్చి వచ్చే సంచికలో ఇంకా తెలిసికొందాము.

—జాషువా గూటం.

---

## స్త్రీలు కనినవారిలో గొప్పవాడు

యెషయా, మలాకీ ప్రవక్తలద్వారా ముందుగా ప్రవచింపబడి (యెషయా 40:1-10 + మలాకీ 3:1-2), గబ్రియేలు దూతద్వారా వాగ్దానము చేయబడి జన్మించిన బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చి బైబిలునందు మనం చదివే యుంటాము. స్త్రీలు కనినవారిలో

యోహానుకంటె గొప్పవాడు పుట్టలేదని మన ప్రభువే చెప్పెను (మత్తయి 11:11).

తల్లి గర్భములో ఆనందముతో గంతులువేసి (లూకా 1:44) అరణ్యములో ఒకని శబ్దము అన్నట్టు ఇతడు అరణ్యవాసియై ఒంటె రోమముల వస్త్రమును మొలచుట్టు తోలుదట్టియు ఇతని డ్రెస్. అచ్చటి అడవి తేనెయు మిడుతలును తినుచుండెను. క్రీస్తుప్రభువును లోకమునకు పరిచయము చేయుటకు ముందుగా పంపబడి యోర్దాను నదీప్రాంతములయందు కేకలు వేయుచుండెను (మత్తయి 3:11-12).

సర్పసంతానమా రాబోవు ఉగ్రతను తప్పించుకొనుటకు మీకు బుద్ధిచెప్పినవాడెవడనియు, దేవుడు ఈ రాళ్ళవలన అబ్రహామునకు పిల్లలు పుట్టింపగలడనియు, ఫలింపని ప్రతి చెట్టును నరకబడుననియు పలికిన ఈయన మాటలు అరణ్యపు భాషయే (మత్తయి 3:7-10). అడవిలో ఎక్కువగా సర్పములును, రాళ్ళును, చెట్లేకదా ఉండేది. ఆనాటి యూదుల మనస్సులో దైవజనునిగా గౌరవింపబడి ప్రత్యేక గుర్తింపును పొందెను. అనేకులు యోర్దానులో బాప్తిస్మము పొందిరి.

లోకరక్షకునికే బాప్తిస్మమిచ్చు ఆధిక్యతను ఇతడు పొందెను. అప్పుడు ఈయన నా ప్రియ కుమారుడు అని ఆకాశమునుండి యొక శబ్దమురాగా యోహాను వినలేదా ఏమి? చెరలో వేయబడినప్పుడు యెషయా లేఖనమును అపార్థము చేసికొని రాబోవువాడవు నీవేనా? మేము మరియొకని కొరకు కనిపెట్టవలయునా? అని అడుగుటకు తన శిష్యులను యేసునొద్దకు పంపెను (మత్తయి 11:2-3). భౌతిక సంబంధమైన చెరనుగూర్చి యెషయా పలుకలేదు గాని అపవాది చెరనుగూర్చియే మాట్లాడెను (యెషయా 61:1-3).

యోసేపు 2 సం॥లు చెరలో ఉన్నప్పటికిని విశ్వాసమును కాపాడుకొనెను (ఆది కా. 40+41 అధ్యా). శిక్షను అనుభవిస్తున్న సిలువమీద దొంగయు నన్ను జ్ఞాపకము చేసుకొనుమని ప్రభువుతో

చెప్పెను (లూకా 23:40-42). నా మట్టుకు బ్రతుకుట క్రీస్తే; చావైతే లాభం, మనము బ్రతికినను చనిపోయినను ప్రభువువారమని పౌలు చెప్పెను (ఫిలిప్పీ 1:21; రోమా 14:8-9).

దేవుని సంకల్పమందు సత్యవాక్యము వలన కనబడినవారు (యాకోబు 1:18), పునర్జన్మ సంబంధమైన స్నానముద్వారా జన్మించినవారు (తీతు 3:5). ప్రభువు చెప్పినట్లు ఎంతమంది అలా జన్మించిరో అట్టివారు బాప్తిస్మమిచ్చు యోహానుకంటే గొప్పవారు (యోహాను 3:3-6).

—G. సుదర్శనం, పెరంబూరు, మద్రాసు-12.

## క్రీస్తును నిరాకరించుట
## *(Rejecting Christ)*

జీవితంలో అనేక విషాదములుంటాయి. వినికిడిశక్తిని గాని, చూపునుగాని కోల్పోవడం ఎంత విషాదమో ఆలోచించు. ఒక చేయిని గాని, కాలునుగాని కోల్పోతే ఎట్లుండునో ఆలోచించు. ఒకని బిడ్డను గాని, తల్లినిగాని, తండ్రినిగాని ఏదైనా ప్రమాదంలో కోల్పోతే ఎంత విచారకరమో ఆలోచించు. ఇట్టివి సంభవిస్తే భరించుకోవడం కష్టమని పిస్తాది. అయినను వాటన్నిటికంటె గొప్ప విషాదం ఒకటి యున్నది. దానిని యేసుప్రభువు యోహాను 12:48లో వివరించాడు: "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును". క్రీస్తును నిరాకరించడం ఈ జీవితంయొక్క గొప్ప విషాదం. ఆయనను నిరాకరించడం అంటే నీవాయనను ఒక ప్రక్కకు నెట్టివేసా వని, ఆయనను ఆయన బోధలను నీజీవితంలోకి అంగీకరించడానికి విముఖుడవయ్యావని దానియర్థం. ఆయనను నీవు నిరాకరించుచూ

యున్నట్లయితే ఆయన బోధలనుబట్టి నీజీవితం మార్పు జెందలేని పరిస్థితికి చేరుకొనే ప్రమాదమున్నది. నీవు క్రీస్తును నిరాకరించావా ? నిజానికి నీవాయనను నిరాకరిస్తే దానిలో యేమి భేదమున్నది ?

నీవు క్రీస్తును నిరాకరించునప్పుడు యితరుల మార్గములో నిన్ను నీవు ఉంచుకొనుచున్నావు. వారికి అడ్డుగా నీవుంటావు. సూర్యునికి భూమికి మధ్య చంద్రుడు వచ్చినప్పుడు సూర్యగ్రహాణం సంభవిస్తాది. అప్పుడు మనం సూర్యుని చూడలేము. క్రీస్తును నిరాకరించి ఈలోకము నకు వెలుగైన ఆయనకు, రక్షింపబడవలసిన వ్యక్తికి మధ్య అడ్డుగా నీవున్నప్పుడు ఆత్మీయ గ్రహాణం సంభవిస్తాది. క్రీస్తును నిరాకరించు టలో నీభార్య (భర్త) కును క్రీస్తుకును మధ్య నీవు అడ్డుగా యుంటావు. క్రీస్తును నీవు నిరాకరించునప్పుడు నీబిడ్డలకు క్రీస్తుకు మధ్య నీవుంటావు. క్రీస్తును నిరాకరించునప్పుడు నీ బంధు మిత్రులకు, రక్షకునికి మధ్య నీవు అడ్డుగా వస్తావు. క్రీస్తును నిరాకరించుటలోయున్న గొప్ప విషా దాల్లో ఇదొకటి.

క్రీస్తును నిరాకరించుటలో ఒకడు తనకుగా తాను అపవాది పక్షానికి పోతాడు. క్రీస్తుతో మధ్యస్థస్థానం యేమీలేదు (మత్తయి 12:30). ప్రజలు క్రీస్తుకొరకు జీవించే అవుసరత చరిత్రలో మరెన్నడు లేనంతగా ఈనాడున్నది. అయినను వందలాది ప్రజలు ఆయనను నిరాకరించి అపవాదితోను, నేరస్థులతోను, అల్లరిమూకలతోను, వివిధ అలవాట్లకు లోనైన వారితోను సహవాసము కలిగియుంటున్నారు. ఇట్టివారు తమ జీవితాన్ని మార్చుకొని క్రీస్తుకొరకు జీవించుట కారంభించకపోతే పరలోకమును పోగొట్టుకొంటారు (ప్రకటన 21:8 21:27). నీవు క్రీస్తును నిరాకరించునప్పుడు అపవాదితో చేతులు కలిపిన వాడవగుదువని తెలుసుకో. అది నీ ఆత్మకు అత్యంత ప్రమాదకరం !

# తీర్పు తరువాత

## (After the Judgment)

అనేకులకు తీర్పరి ఇట్లు చెబుతాడు: "నేను మిమ్మును ఎన్నడు ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్ద నుండి పొండి" (మత్త 7:23). రెండే రెండు గమ్యస్థానాలున్నాయి - పరలోకము, నరకము. ఆ రెండు నిత్యము ఉంటాయి (మత్తయి 7:13, 14). వెలుగు చీకటి రెండు ఒకేచోట మిళితమై యుండలేవు. "దేవుడు వెలుగై యున్నాడు; ఆయనయందు చీకటి ఎంతమాత్రమును లేదు" (1 యోహాను 1:5). సాతాను రాజ్యము అంధకారసంబంధమైనదని పిలువబడినది (కొలస్స 1:13). క్రైస్తవులు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన దేవుని వెలుగులోనికి పిలువబడినవారని చెప్పబడినది (1 పేతు 2:9).

తీర్పు చివరిగా లెక్కలు చూచి వేసుపడే దినము. ఏమైనా మార్పు జరిగితే అది ఈ దినానికి ముందే జరిగించాలి. కొందరు తమ మరణశయ్యపై మార్పునొంద ప్రయత్నిస్తారు. అది ప్రమాదకరం. ఆ కడవరి దినమున దేవుని నిర్ణయంకూడ కచ్చితం. ఆయనను మించిన ఉన్నత న్యాయస్థానం అంటూ యేమీలేదు గనుక అప్పీలు చేసుకొనే అవకాశం లేదు. తీర్పు ప్రతివానికి నూటికి నూరుపాళ్ళు అనుకూలంగానో లేక ప్రతికూలంగానో యుంటాది. ఇదియే అనుకూల సమయం, ఇదియే రక్షణ దినమని అపొ. పౌలు నీకు, నాకు తెలియజేయుచున్నాడు (2 కొరి 6:2).

రక్షించడానికి దేవుడెల్లప్పుడు ఆసక్తికలిగి సంసిద్ధుడై యున్నాడు. మానవు డాయన యొద్దకు తిరిగి రావాలని ఆయన కోరుచున్నాడు. "అయితే మీకు జీవము కలుగునట్లు మీరు నాయొద్దకు రానొల్లరని" యేసు కొందరితో చెప్పాడు (యోహా 5:40). ఆయన ఎవనినీ బలవంతము చేయడు. దేవుని కడవరి స్వాగతం ప్రకటన 22:17 లో ఇట్లు

పలుకబడింది : "దప్పిగొనిన వానిని రానిమ్ము; ఇచ్ఛయించు వాని
జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము" (మత్త 25:34).

తిరస్కరింపబడినవారు వెలుపలి చీకటిలోనికి పడద్రోయబడ
దురు. "అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండును" (మత్తయి
8:12). వారు చీకటిలో జీవించారు గనుక దేవుని సమక్షములోయున్న
వెలుగులో చూడలేరు. రక్షింపబడినవారిని, నశించినవారిని విడదీయు
గొప్ప అగాధాన్ని దానియేలు దివ్యదృష్టితో ముందుగనే చూ
గలిగాడు (దానియేలు 12:2).

ఉన్నత న్యాయస్థానం అంటూ వేరొకటి లేదుగనుక ఆ తీర్పు
తిరుగులేనిది. నిత్యత్వం కొరకు గొర్రెలు మేకలు ఒకసారి విడదీయబ
నప్పుడు ఒకనికొరకు ఇంకొకడు జామీను ఉండే అవకాశం లేనేలే
(మత్త 25:33).

కొంతకాలం పాపవిమోచనలోకం (Purgatory) లో యున్న
తరువాత నశించినవారు విడుదల చేయబడతారని కొందరు నమ్ముదుర
బైబిలులో అట్టి ప్రణాళిక ఎక్కడ కన్పడుటలేదు. ఆయన ద్వా
దేవుడు తీర్పుతీర్చే క్రీస్తయితే, "వీరు నిత్య శిక్షకును, నీతిమంతు
నిత్య జీవమునకును పోవుదురు" అని చెప్పెను (మత్త 25:46). నిత
శిక్ష నిత్య జీవము నిత్యమూ ఉండేవి; అంతకు తక్కువ కావు.

—థామస్ బో

---

# ప్రపంచ శాంతి

## *(Peace of the World)*

"మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుం
నట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించువారి కొర
ప్రార్థన చేయుడి" (మత్త 5:44). ఇవి సమాధానకర్తయగు అధి
క్రీస్తుప్రభువు పలికిన మాటలు. ప్రపంచమందలి మరే యితర

గ్రంథము చెప్పలేని, చెప్పని పలుకులు. ప్రపంచ శాంతిని పునరుద్ధరించ గలిగిన శక్తి కలిగిన వాక్కులు.

నేటి ప్రపంచము మానవ పతనానికి కారణభూతమైన అత్యాధునిక మారణాయుధాలతో నిండియున్నది. ఒక ప్రక్క అణుబాంబులు, క్షిపణులు, టాంకర్లు, రాడార్ యుద్ధవిమానాలు, అంతరిక్షములో కూడ యుద్ధమును జరిపే పథకాలు, మరోప్రక్క ఆయుధ నిర్మాణములో పోటీ మనము చూస్తూనే ఉన్నాము. ఈ ఆయుధ పోటీ సమస్త మానవాళిని కలవరపెట్టుచున్నది. ప్రపంచ యుద్ధము ప్రారంభమైన కొద్ది గంటలలో ప్రపంచ పతనము గావించగలిగిన ఆయుధ సంపదను నేడు మానవులు కలిగియున్నారు. ఇది అంతయు స్వనాశనమునకు మానవులు సిద్ధపడుచున్నట్లుగానే కనపడుచున్నది.

హింసను, దౌర్జన్యమును బైబిలు తీవ్రముగ ఖండించుచున్నది. "తన సహోదరునిమీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును" (మత్త 5:22). క్రీస్తు పలికిన ఈ మాటలో మిక్కిలి నిగూఢమైన అర్ధ మిమిడియున్నది. కోపపడుట అనునది హింసకుగాని, యుద్ధమునకుగాని ప్రారంభదశయై యున్నది. ఇది హింసను ప్రాథమిక దశలోనే పెరికి వేయగల శక్తిగలిగిన ఆజ్ఞగా కనపడుచున్నది. "నీ కుడికన్ను నిన్ను అభ్యంతర పరచినయెడల దాని పెరికి నీయొద్దనుండి పారవేయుము" (మత్త 5:29). ప్రాథమిక దశలోనే పాపమును నిరోధించగలిగిన పలుకులు క్రీస్తు బోధలు. ద్వేషములు, కలహము, క్రోధములు, కక్షలు, భేదములు వీటిని బైబిలు శరీర కార్యములు అని చెప్పెను. "శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను పంట కోయును" (గలతి 6:8). మానవులు కళ్ళు తెరచి క్రీస్తు మార్గమును వెంబడించినపుడు ప్రపంచము "ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వీకము, ఆశానిగ్రహము" (గలతి 5:22) మొదలగు వాటివైపు పయనించును.

లేదా ఇదే విధముగ పరస్పర అవగాహన లేక ఆయుధపోటీని ఉద్ధృతప
చేసిన అది స్వనాశనమునకే అగును.

ఈ శాంతి సమాధానములతో కూడిన క్రీస్తు పరిచర్యలో మీ
పాలు పొందండి. క్రీస్తు పలుకులకు విధేయత చూపండి. ప్రభు
మిమ్ములను ఆశీర్వదించును.

—E.K.V. ప్రసాదరావు, చెయ్యేరు

---

## నీ విశ్వాస పరిమాణము
## *(The Measure of Your Faith)*

నీవు నీకున్న డబ్బులో ఆఖరి మొత్తాన్ని దేవునికీయగలవా
జీవితంలో ఆఖరి గంటను దైవారాధనలో గడుపుదువా? నీకున్న ఒ
కుమారుని ఆయన కర్పింతువా? దేవుని సేవకు ఆటంకము కలిగిం
ఉద్యోగాన్ని విడిచిపెట్టుదువా?

యివి కొన్ని త్యాగాలు, అట్టి క్రియలద్వారా మన విశ్వాసాన్ని
నిరూపించాలని దేవుడు కోరడం సబబు కాదని మనం అనుకొంటాం
శిష్యత్వానికి అవుసరమయిన అట్టి త్యాగాలను ఎదురాడుతాం
అయితే ఈ దిగువ సంగతులు గమనించు :

- లూకా 21:1-4లో ఒక బీద విధవరాలు "తనకు కలిగిన జీవ
మంతయు వేసింది".

- అపొ. కా. 7:59-60 లో స్తెఫను 'ప్రభువునుగూర్చి మొ
పెట్టుచు' జీవితంలో తన ఆఖరి గంటను గడిపాడు.

- 'అబ్రహాము తన కుమారుని వధించుటకు తన చెయ్యిచా
కత్తి పట్టుకొనగా' అని అబ్రహామునుగూర్చి చెప్పబడింది (ఆది 22:10

- సుంకము వసూలుచేయు మత్తయిని చూచి యేసు 'నను
వెంబడించుమని' చెప్పగా అతడు లేచి ఆయనను వెంబడించా
(మత్త 9:9).

మానవునికంటె వేరుగా దేవుడు ఆలోచిస్తాడు. అత్యంత భక్తి యని లేదా సబబుగాని కోరిక యని మానవుడు దేన్నిగూర్చి తల స్తాడో దాన్ని దేవుడు 'యుక్తమైన సేవ' యని పిలుస్తాడు (రోమా 12 : 1).

బీద విధవరాలు, స్తెఫను, అబ్రహాము లేదా మత్తయిలు అభ్యంతరం చెప్పినట్లు ఎక్కడా మనం చదువము. వారు చేసిన క్రియలు వారి విశ్వాసమునకు తగిన ప్రతిక్రియ యని వారు భావించారు.

మననుండి దేవుడు కోరునదంతయు తెలిసికొనడం అసంభవము. మన విశ్వాసాన్ని కాపాడుకొను నిమిత్తం అనేక హింసలను బాధలను చివరివరకు పొందవచ్చు. వాటిని మనం ఇష్టపూర్వకంగా సహించాలి. దేవుడు మననుండి యేమి కోరినా అది సమంజసము సబబుకానిది కాదు గాని మన విశ్వాస నిర్ధారణ కవుసరమైనట్టిది. అట్టి పరిమాణ ములద్వారా మన విశ్వాసాన్ని నిరూపించే అవకాశంకొరకు మనం కృతజ్ఞత కలిగియుండాలి.

—నోలన్ కెన్నెడి.

---

# నోవహు విశ్వాసము
## (Noah's Faith)

దేవుని కిష్టపూర్వకమైన విశ్వాసమును వర్ణించుటకుగాను హెబ్రీ పత్రిక లేఖకుడు పాతనిబంధనలో అట్టి విశ్వాసముగలవారి ఉదాహరణ లనేకములిచ్చాడు. "విశ్వాసమును బట్టి నోవహు అదివరకు చూడని సంగతులనుగూర్చి దేవునిచేత హెచ్చరింపబడి భయభక్తులు గలవాడై తన యింటివారి రక్షణకొరకు ఒక ఓడను సిద్ధముచేసెను; అందువలన అతడు లోకముమీద నేరస్థాపనచేసి విశ్వాసమునుబట్టి కలుగు నీతికి వారసుడాయెను" (హెబ్రీ 11:7). నోవహు విశ్వాస మెట్టిదనగా:

## స్థిరమైన విశ్వాసము :

అది దేవుని వాక్యముపై ఆధారపడినట్టిది. మానవమాత్రుని మాటలను నోవహు అంగీకరించలేదు. ఈ లోకమంతయు జలప్రళయమువలన మునిగిపోవునని దేవుడే నోవహుతో చెప్పాడు. లోకమంతా జలమయమైపోవడం అసంభవమని మనుష్యజ్ఞానము చెప్పెను. కాని అది నిజంగా సంభవిస్తాదని నోవహు నమ్మాడు. భూమిమీద వర్షము పడకముందే దాన్ని నోవహు నమ్మాడు. దేవునిమాట యథార్థమని అతడు నమ్మాడు. "భూమియు దానిమీదనున్న కృత్యములును కాలిపోవునని" ఆయన మనలను హెచ్చరించాడు (2 పేతురు 3:10). నోవహువలె మనం దేవుని మాటలను నమ్మాలి.

## భక్తిగల విశ్వాసము :

దేవునిగూర్చి ఆయన మాటలనుగూర్చి నోవహు గొప్ప భక్తి కలిగియుండెను. దేవుని మాటలలో హెచ్చరిక యున్నప్పుడు అది నోవహులో భయము పుట్టించింది. మనం నిజంగా దేవుని గౌరవించువారమైతే, ఆయన చెప్పిన ఈ మాటలను చదువునప్పుడు భయపడాలి: "దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలోనున్న వారందరు ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు" (యోహాను 5:28, 29). ఒకప్పుడు జీవించిన వారందరు మృతులలోనుండి లేపబడి క్రీస్తుయేసుచే తీర్పు తీర్చబడుదురు (ప్రక 20:11-15; 2 కొరింథీ 5:10).

## క్రియాజనక విశ్వాసము :

దేవుని మాటలలో ఆజ్ఞ యున్నప్పుడు అది నోవహును క్రియాజనకునిగా చేసింది. అతడు 'సిద్ధము చేసెను'. ఒక పెద్ద ఓడను నిర్మించుటకతడు దేవుని ఆజ్ఞకు లోబడ్డాడు. నోవహును మా

యేడుగురు కుటుంబ సభ్యులను మరియు సమస్త జీవులలో రెండేసి
చొప్పునను, తినుటకు నానావిధములైన ఆహారపదార్థములను అందుంచు
టకు ఆ ఓడ మూడువందల మూరల పొడుగును ఏబది మూరల వెడ
ల్పును ముప్పది మూరల యెత్తును గలదై యుండెను (ఆది 6:14-21;
7:11; 8:14). నేటి మన భాషలో ఆ ఓడ 137 మీటర్ల పొడవు,
23 మీటర్ల వెడల్పు, 14 మీటర్ల ఎత్తు యుండెను. ఆ ఓడను
నిర్మించడం ఒక బ్రహ్మాండమైన పని. అయినను నోవహు దాన్ని
చేసాడు! దేవునికి లోబడడం ఎల్లప్పుడు అంత సులభమైనది కాదు.
గాని అది ఎల్లప్పుడు సరియైనది, మనకు శ్రేష్ఠమైనది. లోబడకుండా
నోవహు కేవలం దేవునియందు నమ్మిక యుంచలేదు. అతడు నిజముగా
దేవునియందు నమ్మిక యుంచి, లోబడుటద్వారా తన విశ్వాసాన్ని
కనబరచాడు. నేడు పాపములనుండి మనం రక్షించబడు నిమిత్తము
నోవహుకున్నలాంటి విశ్వాసాన్ని మనం కనబరచాలి. దేవుని ఈ
యాజ్ఞకు లోబడి నిత్యత్వానికి మనం సిద్ధపడాలి: "మీరు మారు
మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు
నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను
వరమును పొందుదురు" (అపొ. కా. 2:38).

## ప్రతిఫలమిచ్చు విశ్వాసము :

దేవునియందును ఆయన వాక్యమందును ఉన్న విశ్వాసమునుబట్టి,
భూవాసులందరిని నాశనంచేసిన జలప్రళయంనుండి నోవహు, అతని కుటుం
బము రక్షింపబడింది. నేడు జీవించియున్న వారందరు నోవహు సంతతి
వారే. మరియు నోవహు "విశ్వాసమునుబట్టి కలుగు నీతికి వారసుడా
యెను" (హెబ్రీ 11:7). ఈనాడు ఒకడు బాప్తిస్మము పొందుటద్వారా
యేసుక్రీస్తు సువార్తకు నిజముగా లోబడినట్లయితే అతని విశ్వాసము
బహుమానమిస్తాది. జలప్రళయంనుండి అపొ. పేతురొక ఆసక్తికరమైన
పాఠాన్ని చెబుతున్నాడు: "దేవుని దీర్ఘశాంతము ఇంక కనిపెట్టుచుండి

నప్పుడు పూర్వము నోవహు దినములలో ఓడ సిద్ధపరచబడుచుండగా,
ఆ ఓడలో కొందరు, అనగా ఎనిమిదిమంది నీటిద్వారా రక్షణపొంది
దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించు
చున్నది; అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదుగాని దేవ
క్రీస్తు పునరుత్థానమూలముగా దేవుని విషయము నిర్మలమైన మన
స్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే. ఆయన పరలోకమునకు వెళ్ళి దూత
మీదను అధికారుల మీదను శక్తుల మీదను అధికారము పొంది
వాడై దేవుని కుడిపార్శ్వమున ఉన్నాడు" (1 పేతురు 3:20-22).

నోవహు కుటుంబము ఓడలో నీటిద్వారా రక్షింపబడిరి. బా
ప్రళయం (నీరు) నోవహు కుటుంబాన్ని పాపపు లోకమునుండి వే
చేసింది. లోకముపై దేవుడు విధించిన శిక్షనుండి అది వారిని పైకె
నది. అది వారి ప్రాణాలను రక్షించింది. ఒకడు బాప్తిస్మము పొంది
నప్పుడు పాపపు లోకములో యుండుట మాని క్రీస్తు శరీరమైన సంఘ
ములో యుంటాడను వాస్తవానికి అది మనకు సారూప్యముగా నున్నది
(అపొ. కా. 2:38, 47; 1 కొరింథీ 12:13; ఎఫెసీ 1:22, 23; 4:4
తీతు 2:12; 1 పేతురు 2:9). బాప్తిస్మము పొందినప్పుడు దేవుని కృప
వలన పాపముయొక్క అపరాధము, దాని శిక్ష నిర్మూలించబడతాయి
మరియు ఆ వ్యక్తియొక్క ఆత్మ రక్షించబడతాది (అపొ. కా. 2:38;
22:16; రోమా 6:3, 4; గలతీ 3:26, 27; కొలస్స 2:12).

'విశ్వాసము ఒక్కటి మాత్రమే' చాలునను నమ్మిక రక్షించు
నట్టిది కాదు. "విశ్వాసము క్రియలు లేనిదైతే అది ఒంటిగానుండి
మృతమైనదగును... మనుష్యుడు విశ్వాసమూలమున మాత్రము
కాక క్రియల మూలమునను నీతిమంతుడని యెంచబడునని మీరు
దీనివలన గ్రహించితిరి" (యాకోబు 2:17, 24). ఒకడు తన రక్షణను
కొంతమట్టుకైనా తన 'పుణ్య క్రియలవలన' సంపాదించుకొంటాడన్న
దీని యర్థము కాదు. ఒకడు దేవునికి లోబడినప్పు డతడు విశ్వాసము

వలన రక్షింపబడతాడని దీని యర్థము. ఒకనిది ప్రేమవలన కార్య సాధకమగు విశ్వాసమైతే అతడు విశ్వాసమువలన రక్షింపబడతాడు (గలతీ 5:6). నోవహు కేవలం దేవుని నమ్మడం, లేక మాటలు చెప్పడం కాక అతను దేవునికి లోబడి దేవుని కృపగల దీవెనల నందుకొన్నాడు. మనం దేవునికి అంగీకార యోగ్యముగను, ఇష్టపూర్వకముగను ఉండాలని కాంక్షించుచున్న యెడల నోవహుకున్నట్టి విశ్వాసము మనము కలిగియుండాలి. —రోయ్స్ ఫ్రెడిరిక్.

---

# నిన్ను ఎన్నడు ఎడబాయను
## (I Will Never Leave Thee)

దుఃఖమునుండి దూరమైన జీవితాన్ని ప్రభువు మనకెన్నడు వాగ్దానం చేయలేదు గాని ఆయన మనతో ఉండడానికి, మనకొరకు చింతించడానికి, మనల్ని బలపరచడానికి వాగ్దానం చేసాడు. "ఆయన మిమ్మునుగూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయనమీద వేయుడి" (1 పేతురు 5:7).

నీరో చక్రవర్తి యెదుట మొదట తాను ప్రత్యక్షమైన దాన్ని గూర్చి చెబుతు పౌలు, "నేను మొదట సమాధానము చెప్పినప్పుడు ఎవడును నా పక్షమున నిలువలేదు... అయితే నాద్వారా సువార్త పూర్ణముగా ప్రకటింపబడు నిమిత్తమును, అన్యజనులందరును దాని విను నిమిత్తమును ప్రభువు నా ప్రక్కని నిలిచి నన్ను బలపరచెను గనుక నేను సింహము నోటనుండి తప్పింపబడితిని" అని చెప్పాడు (2 తిమో 4:16, 17). అంతకు ముందు పౌలు, "దేవుడు మన పక్షమున నుండగా మనకు విరోధి యెవడు?" అని చెప్పాడు (రోమా 8:31).

యెషయాను దేవుడు ఈ మాటలతో ఓదార్చాడు : "నేను నీతో చెప్పియున్నాను నీకు తోడైయున్నాను. భయపడకుము నేను నీ దేవుడనై యున్నాను. దిగులుపడకుము నేను నిన్ను బలపరుతును. నీకు సహాయము చేయువాడను నేనే. నీతి యను నా దక్షిణ హస్త

ముతో నిన్ను ఆదుకొందును" (యెష 41:10). అదేవిధంగా పత్రిక లేఖకుడు ఈ దిగువ దైవ ఓదార్పు మాటలను జ్ఞాపకము కొన్నాడు: "నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును బాయను... ప్రభువు నాకు సహాయుడు, నేను భయపడను, మాత్రుడు నాకేమి చేయగలడు?" (హెబ్రీ 13:5, 6). మరల ప్రభువు "ఇదిగో నేను యుగ సమాప్తివరకు సదాకాలము మీ కూడ ఉన్నాను" అని చెప్పాడు (మత్తయి 28:20).

మనము ప్రభువుయొక్క ఈ వాగ్దానములపైనను, మరి అన్ని వాగ్దానములపైనను ఆధారపడుటకు నేర్చుకొందుము గాక ఈ జీవిత సాధకబాధకములపై గాక ప్రభువుయొక్క వాగ్దానముల ప్రత్యక్షతపై మన దృష్టిని కేంద్రీకరించుదుము గాక. మనకేమి సం వించినను, "పరలోకమందు ఒక దేవుడున్నాడని" మన మెరుగుదుము (దాని 2:28).

—డాల్టన్

From
SATYA WAKKU
P.O. Box. 80
KAKINADA-533 001

To

........................

........................

........................

........................